

# భామాకలాపం

-కె. సి. లత

"భామనే_సత్యభామనే...."

స్టేజీమీద సత్యభామ వగలు పోతోంది.

హొయలు కురిపిస్తోంది.

ప్రేక్షకులు ముగ్ధులై చూస్తున్నారు. వాళ్ళలో పీటర్, సుజాత కూడ వున్నారు.

శ్రీధర్ అర్జెంటు పనిమీద వూరి కెళ్తూ భార్య సుజాతకి అప్పజెప్పేడు ఆఫీసుకి వచ్చిన విదేశీ అతిథి పీటర్ బాధ్యతలన్నీ.

స్టేట్స్‌నుండి ఇండియాకివచ్చిన పీటర్ శ్రీధర్‌కి అతిథిమాత్రమేకాదు. మంచి స్నేహితుడుకూడా.

ఆ రోజు సాయంత్రం రవీంద్ర భారతిలో మంచి ప్రోగ్రాం వుంది పీటర్‌కి వెరైటీగా వుంటుందని తీసికెళ్ళింది సుజాత.

ప్రదర్శన అద్భుతంగా జరిగింది.

ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య తెర జారింది.

కార్య నిర్వాహకులు ఆ తర్వాతి కార్యక్రమానికి సంసిద్ధులౌతున్నారు.

సుజాత పీటర్‌కి సత్యభామ గురించివిస్తృతంగా చెప్పింది. పీటర్‌కి ఆ ప్రోగ్రాం చాలానచ్చింది.

ఫంక్షనంతా అయిపోయి జనం తిరుగుముఖం పట్టేరు. అందరి మొహాలలో సంతోషం అంద మాటలలో సత్యభామని గురించిన ప్రశంసలే- పీటర్ కూడా తను ఈ రకమైన ప్రోగ్రాం నెప్పుడూ చూడలేదన్నాడు.

"కానీ మిసెస్ శ్రీధర్. నాకీ ప్రోగ్రాంలో అర్థం కానిది ఒకటే'.... టాక్సీకోసం వెయిట్ చేస్తున్న పీటర్ సుజాతతో అన్నాడు.

"ఏమిటి చెప్పండి"

సందేహిస్తూనే చెప్పాడు పీటర్.

"యింటాక ఆ ఆర్టిస్టుకి స్టేజీమీద సన్మానం జరిగినపుడు కార్యదర్శి యించుమించు ఆ కళాకారిణి వయస్సులో వుండే ఆవిడ మెడలో పూలదండ వేసేడు. మీలో అలా చేస్తే తప్పుకాదా? మామూలుగా పెళ్ళిళ్ళలో మీరిలా దండలు వేసుకుంటుంటారు కదూ! ఆవిడకి (ఆ సత్యభామ పాత్ర ధారిణికి) పెళ్లైందా? అయితే ఆవిడ భర్త సహృదయంతో అర్థం చేసుకుంటాడా ఈ చర్యని? అయినా యింతమంది జనవాళ్ళు,

చిన్న పిల్లలూ ఈ సభలో వున్నారు కదా! వాళ్ళెవరి చేతైనా దండ వేయించి వుంటే బాగుండేది కదా ......మీ ఆచారం దీనికి సమ్మతిస్తుందా?" అంటూ వరుసగా ప్రశ్నల వర్షం కురిపించేడు.

ముందర అతనేం మాట్లాడుతున్నాడో అర్థం కాని సుజాత, తర్వాత పొలమారేటట్లునవ్వింది.

"ఎందుకలా నవ్వుతున్నారు?...." కంగారుగా అడిగేడు పీటర్.

"నో....నో .... నాటెటాల్ .... బట్ మిస్టర్ పీటర్, ఫర్ యువర్ యిన్ఫర్మేషన్ మీరు చూసిన సత్యభామ పాత్రధారిణి స్త్రీ కాదు. పురుషుడే- అంటే మగాయన ఆడువేషం వేసి అంత రక్తికట్టించేరు. శ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మగారని గొప్ప ఆర్టిస్ట్- మా అందరికీ ఎంతో గర్వకారణమైన కళాకారుడు. ఈ సత్యభామ పాత్రకి ఆయనది పెట్టినది పేరు. ప్రోగ్రాం అంతా అయ్యేక మిమ్మల్ని ఒక్కసారిగా చెప్పి ఆశ్చర్యపరచాలనీ, మీ రియాక్షన్ చూడాలనీ నేను ముందుగా ఈ విషయం మీకు చెప్పలేదు ఈ లోపల మా ఫ్రెండు కలిసి పలకరించడంతో.... మాటల్లో పడి మీకసలు విషయం చెప్పలేదు.... మా ఆచారవ్యవహారాలు మాకెప్పుడూ వున్నాయి. వుంటాయి.... కానీ కళాకారుల విషయంలో ఇలాంటివన్నీ ఎవరూ పట్టించుకోరు. విదేశీయులైన మీరు యింత నిశితంగా ప్రవర్తనని తిలకించేరంటే నాకెంతో సంతోషంగా వుంది. అయినా మీ అనుమానం తీర్చేననుకుంటాను...." వివరించింది సుజాత.

సుజాత చెప్పిన మాటలకి ఆశ్చర్యాన్నుండి తేరుకోలేకపోయేడు పీటర్. నిజంగా! ఎంత అద్భుతం.... రియల్లీ ఫెంటాస్టిక్.... మీరేమీ అనుకోకపోతే నాతో ఒకసారి వస్తారా? ఆయనని కలవాలని వుంది. ఆయన ఆటోగ్రాఫ్‌తోపాటు ఫొటోగ్రాఫ్‌కూడా తీసుకుని నా లైఫ్‌లోని థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌గా భద్రపరచుకుంటాను. ఆయన నాతో కలిసి ఫొటో తీయించుకోవడానికి ఒప్పుకుంటారా? నేను రిక్వెస్టు చేస్తాను. ప్లీజ్ నాతో రారూ'...." అతని అభిశ్రనని సంతోషంతో అంగీకరించి థియేటర్‌లోని గ్రీన్‌రూంవైపు దారి తీసింది సుజాత పీటర్‌తో పాటు.

* * *

ఆ రాత్రి- సుజాతకి నిద్ర రావడంలేదు. బయట వర్షం కుండపోతగా కురుస్తోంది. ఈ చలిలో ప్రక్కన వెచ్చ వెచ్చగా శ్రీధర్ వుంటే ఎంత బాగుండేదీ....

పాపం. పూర్‌ఫెలో.... వేదాంతం గారి ప్రోగ్రాం ఎంతగా చూడాలనుకుంటాడో అంతగానూ ఎప్పుడూ మిస్ అవుతూ వుంటాడు.... ఎప్పుడు ఆ ప్రోగ్రాం చూద్దామన్నా అదేరోజు ఏదో అర్జంటు పని తగుల్తుంది. ఈసారీ అంతే అయింది. తప్పనిసరిగా ఈసారి వెళ్ళితీరాలని ఎంతో ఇదిగా ఇద్దరూ ప్రోగ్రాం వెసుకుంటే అనుకోకుండా వూరికెళ్ళాల్సివచ్చింది. శ్రీధర్‌కి బదులు, పీటర్‌తో తను వెళ్ళవలసివచ్చింది.... పోనీలే.... మేమెప్పుడైనా చూస్తాం పీటర్ చాలా ఎక్సయిటింగ్‌గా ఫీలయ్యేడు ఆ ప్రోగ్రాంచూసి.

ప్రోగ్రాం గురించి ఆలోచిస్తున్న సుజాతకి క్రితంరోజు సంఘటన గుర్తుకొచ్చింది.

అంతకుముందురోజు పిల్లల ఆన్సరు పేపర్లు దిద్దితోంది. పాఠ్యభాగంలో సత్యభామని గురించి అడిగిన ఒక ప్రశ్నకి ఒకమ్మాయి యిలా సమాధానం వ్రాసింది.

"సత్యభామది అద్భుతమైన పాత్ర— ఈ పాఠ్యభాగంలో నాకు ఎంతో ఇష్టమైన పాత్ర అదొక్కటే అందరూ సత్యభామని అహంకారి అని తిడతారు. కానీ ఆ అహంకారం వెనకాల ఎంతటి అనురాగం? ఎంత ప్రేమ లేకపోతే అంతటి అసూయ వుంటుంది?

"మీరజాలగలడా నా యానతి" అని జడ ముందేసుకుని ఎంత గర్వంగా పాడింది జమున. శ్రీకృష్ణ తులాభారంలో- సత్యభామంటే తనే మోనన్నంత బాగా పోషించింది జమున ఆ పాత్రని- మా అన్నయ్య మాత్రం.... సత్యభామలా ఎస్. వరలక్ష్మి నటనఅద్భుతమంటాడు, పదేపదే అలిగితివా సఖీప్రియా" అని పాడుతుంటాడు(వదినకికోపంవచ్చినప్పుడల్లా)మానాన్నగారేమో మీ మొహం- మీకేం తెలుసు- సత్యభామ అనగానే స్థానం నరసింహరావుగారే గుర్తొస్తాడు అంటారు.

ఏది ఏమైనా సత్యభామది అపూర్వమైన కేరక్టరు.... కృష్ణ తులాభారం పేరుతో అందరూ పిచ్చిదాన్నిచేసి సత్యని పీడిన పడేస్తే 'మునివరా' అని తను ఏడుస్తూ పాడుతుంటే నాకూ ఏడుపొచ్చేసింది సినిమాలో. ఎంత నంగనాచి ఆ ఆకృష్ణుడు. మాయావి. సత్య కళ్ళు చేత్తో మూసి ప్రక్కనేవున్న రుక్మిణితో సరాగాలాడగల మోసగాడు- ఆ కృష్ణుని మాయను అర్థం చేసుకోలేక పిచ్చి సత్య.... పాపం నిజంగా అమాయరాలు- ప్రేమైక మూర్తి—' అంటూ యింకా ఏదో చాలా వ్రాసింది....

సుజాతకి ఆ పేపరు దిద్దుతుంటే నవ్వాగలేదు. శ్రీధర్‌ని పిలిచి చదివి వినిపించింది. అతనూ నవ్వి సత్యభామంటే ఇష్టంమట. ఇదేదో నీ జాతిలాగే వుందే....ఎంతైనా నీ స్టూడెంటే కదూ'.... అయినా క్లాసులో నువ్వు పాఠాలు చెప్తున్నావా? సినిమాల గురించి డిస్కషన్ చేస్తున్నావా?' ముక్కుపిండుతూ అన్నాడు....

గడియారం పన్నెండుగంటలు కొట్టి సుజాత ఆలోచనలకి అంతరాయం కలిగించింది.

"అమ్మో! అప్పుడే పన్నెండయిందే... యింక పడుకోవాలి....ప్రొద్దున్నేతనూ తన స్కూలు మళ్ళీ రొటీను మొదలు" బద్ధకంగా ఆవలిస్తూ నిద్రకుపక్రమించింది.

ఇటు పీటర్‌కి ఆ రాత్రి ఎంతకీ నిద్రపట్టటం లేదు. కళ్ళు మూసినా తెరచినా సుజాత రూపమే కళ్ళలో మెదలుతోంది.

జీన్సులో, మేక్సీలో, పేంటు షర్టులో, చీరలో షెల్వార్ కమీజులో.... రకరకాల దుస్తులలో సుజాత రూపం కళ్ళముందు కదలాడుతోంది.


డిన్నర్ తీసుకుంటున్నంతసేపూ సుజాతనే పరిశీలిస్తూ కూర్చున్నాడు. ఎంత అందంగా వుంది? ఎంత ఏక్టివ్‌గా వుంది? ఇలాంటి భార్యని పొందిన శ్రీధర్ ఎంత లక్కీ ఫెలో?

ఇంట్లో సుజాతా, తనూ ఇద్దరు మాత్రమే వున్నారు.... ఈ అందాన్ని ఒక్కసారి పొందగలిగితే.... బయట వర్షం, గదిలో ఒంటరితనం పీటర్ కోర్కెలను రెచ్చకొడ్తోంది.

సుజాతకి కూడా తనంటే ఇష్టంగా వున్నట్టే కన్పడుతోంది. మీరు ఉమర్ షరీఫ్‌లా వుంటారని ఎన్నిసార్లు అందో.... మిమ్మల్ని చూస్తోంటే ఫారినర్ అని ఎవరూ అనుకోరు. మా ఇండియన్స్‌లాగే వున్నారు అని చాలాసార్లు అంది.

ఇందాక టాక్సీ దిగుతూ సుజాత కాలు స్లిప్ అయితే తను పట్టుకున్నాడు. ఒక్క క్షణం తన గుండెలకి దగ్గరగా సుజాత, తన గుండె పని చెయ్యడం మానేసిందేమోననిపించింది. సుజాత కూడా తన కళ్ళలోకి అదోలా చూసింది.

ఇప్పుడు సుజాత ఏంచేస్తూ వుంటివుంటుంది? తనలాగే ఆలోచిస్తూవుంటుందేమో? లేకపోతే



పనిగట్టుకుని పిల్లలిద్దరినీ తన తమ్ముడింట్లో వదిలి మరీ తనతో డాన్స్ ప్రోగ్రాంకొచ్చింది రాత్రి వెళ్ళేటప్పుడు వాళ్ళని మళ్ళీ కలెక్ట్ చేసుకుని వెళ్ళవద్దా.... అంటే అనోలా చూస్తూ నిద్రపోయివుంటాడు. ప్రొద్దున వాళ్ళే వస్తారు లెండి అంది.

అంటే అర్థం.... ఈ రాత్రికి తనతో కలిసి ఒంటరిగా గడపాలనే తనూ కోరుతుందా? పారవ చెయ్యలేక గదిలో మథనపడుతూ వుంటుందేమో.... అదవి.... అందునా హిందూదేశపు స్త్రీ.... లేనిపోని భయాలు, సెంటిమెంట్స్... తనే చొరవ తీసుకోవాలి.... అనుకుంటూ ఆలోచనల మధ్య తడబడే అడుగులతో సుజాత గది తలుపులు తీసేడు.

గులాబీ రంగు నైట్‌గౌన్‌లో అరవిచ్చుకున్న గులాబీలా ముగ్ధ మనోహరంగా వుంది పక్తిగిలిపడుకున్న సుజాత రూపం.

చప్పుడు కాకుండా దగ్గరగా వెళ్ళి సుజాత బుగ్గలమీద సుతారంగా ముద్దుపెట్టుకున్నాడు.

ఉలిక్కిపడిన సుజాత విగ్గున లేచింది. "ఏంటి ఇలా వచ్చేరు?.... నిద్రపట్టటంలేదా...." భయం భయంగా అడిగింది.

"యస్. నాకు నిద్రపట్టటంలేదు. నాకు నువ్వు కావాలి." అంటూ తూలుతూ మీదకి రాబోతున్న పీటర్ మాటలు, ప్రవర్తన ముందర సుజాతకి అర్థంకాలేదు.... జరిగిందేంటో అర్థం చేసుకునేసరికి పీటర్ సుజాతని కౌగిట్లోకి లాక్కోబోయేడు....

అప్రమత్తు వదిలిన సుజాత 'ఛీ' అంటూ పీటర్‌ని విడిలించికొట్టి రెండు చేతుల తోనూ బలంగా తోసింది.

"ఇంత సన్నగా ఉన్న సుజాతలో ఇంత బలమా?...." గోడ పట్టుకుని నిలద్రొక్కుకున్న పీటర్ ఆశ్చర్యపోయేడు.

మళ్ళీ సుజాత దగ్గరగా వస్తూ "ప్లీజ్! నన్ను కాదనకు.... నీకు ఏం కావాలన్నా ఇస్తాను. నా సర్వస్వం నీకు ధారపోస్తాను. ఐ లవ్‌యూ ఐ లైక్‌యూ ఐ వాంట్ యూ.... దయచేసి నన్ను కాదనకు. ఈ విషయం

"మీరేం భయపడకండి! ఇది వరలో నాకుకూడ ఇలాంటి జబ్బే వచ్చింది" అనునయంగా అన్నాడు డాక్టర్.

"కావచ్చు! కాని మీరు మంచి డాక్టర్ దగ్గరకు వెళ్ళివుంటారు" అన్నాడు సురేష్.

-కె. కిరణ్ కుమార్,

మనిద్దరి మధ్యే ఉండిపోతుంది. శ్రీధర్‌కి తెలియనివ్వను - ఈ ఒక్క రాత్రికీ నా కోర్కెని తీర్చు" అంటూ సుజాతని దగ్గరకి తీయబోయేడు.

"మిస్టర్ పీటర్! ఏమైంది మీకీరోజు? వాటీజ్ రాంగ్ విత్ యూ? నేనెవరననుకున్నారు పెళ్ళి అయిన ఆడదాన్ని - మీ స్నేహితుడి భార్యని - మీరు మా అతిథి, మిమ్మల్ని అవమానించటం నాకిష్టంలేదు. మీరు ఏదో ఆవేశంలో వున్నారు. దయచేసి మిమ్మల్ని మీరు కంట్రోల్ చేసుకుని ఈ గదిలోనుండి బయటకి వెళ్తారా? మీతోపాటు నేనూ వస్తాను.... అంటూ పీటర్ చెయ్యి పట్టుకుని నడిపించుకుంటూ వచ్చి డ్రాయింగ్ రూంలో కూర్చోపెట్టింది. తనూ ప్రక్కనే కూర్చుంది.

"ఇప్పుడు చెప్పండి? ఏం కావాలి మీకు? ఎందుకిలా నిగ్రహాన్ని కోల్పోతున్నారు.... మీరు చెయ్యదల్చుకున్నదేంటో మీకు తెలుస్తోందా అసలు?....

ఇందాకా ప్రోగ్రాంలో - ఆ ఆర్టిస్టు మెడలో ఆయన ఎందుకు దండ వేసేరు? అది తప్పు కాదా మీ సంప్రదాయం సమ్మతిస్తుందా" అని అంత చిన్న పాయింటు పట్టుకుని అడిగిన మీరేనా ఇప్పుడిలా ప్రవర్తిస్తున్నది?.... మా సంప్రదాయాల గురించి అంత తెలిసిన మీకు ఇప్పుడిది తప్పని అన్పించడంలేదా? ఇలాంటివన్నీ మీ దేశంలో మామూలేమోగానీ ఇక్కడకాదు. నా ఇష్టం లేనిదే మీరు నన్ను ఏమీ చెయ్యలేరు, చెయ్యరు. నామీద నాకా విశ్వాసం, మీమీద నాకా నమ్మకం వుంది.

మీరు అలవాటుగా చేసేరో, అవకాశం దొరికింది కదా అని చేసేరో నాకనవసరం. నేను మీ బలాత్కారానికి లొంగిపోవడంగానీ, మిమ్మల్ని అరిచి అల్లరిపెట్టి నానా రభసా చెయ్యడంగానీ... రెండూ చెయ్యదలచుకోలేదు. ఎందుకంటే మీరు మా ఇంటికి - కాదు మా దేశానికి అతిథి-మా దేశం గురించి. సంస్కృతీ సాంప్రదాయాల గురించి తెల్సుకుని వాటిని గౌరవించండి.... చేతనైతే మీరూ వాటిని పాటించండి.

ఆకలివేస్తే దొరికినదేదో తిన్నట్లు కోరిక కలగానే ఎదురుగా ఉన్న స్త్రీని అనుభవించటం మా భారతీయ సంప్రదాయం కాదు. పిచ్చిపిచ్చి ఆలోచనలు మాని ప్రశాంతంగా నిద్ర పోవడానికి ప్రయత్నించండి. గుడ్‌నైట్ అంటూ తన గదిలోకి వెళ్ళి తలుపు వేసుకుంది.

ప్రొద్దున్న లేచి గదిలోనుండి బయటకి రాబోతున్న సుజాత గది తలుపు సందులోనుండి లోపలికి సగం నెట్టబడి ఉన్న ఉత్తరాన్ని చూసి "మానవుడు పలాయనం చిత్తగించలేదుకదా" అనుకుంటూ చదవటం మొదలు పెట్టింది.

డియర్ మిసెస్ శ్రీధర్.

నన్ను క్షమించండి. ఇంత కాలం మీ దేశ సంస్కృతి, సంప్రదాయాల గురించి ఆచార, వ్యవహారాల గురించీ పుస్తకాలలో చదవడం, వినడమే జరిగింది గానీ ఇప్పుడు అనుభవ పూర్వకంగా తెల్సుకున్నాను. నేను త్వరలో వచ్చి ఇండియాలో ఎలాగైనా సెటిలవ్వాలని నిర్ణయించుకున్నాను. ఎప్పటికైనా భారత దేశపు స్త్రీనే వివాహమాడతాను. మీ లాంటి మంచి అమ్మాయిని చూసి పెట్టే బాధ్యత కూడా మీదే నాకీరోజు ఎంతో సంతోషంగా వుంది. ఇలాంటి భూమిమీద నేను ఉన్నందుకు ఎంతో గర్వంగా వుంది. మీకూ మీ దేశానికి నేను జీవితాంతం ఋణపడి వుంటాను. ఇంత జరిగేక శ్రీధర్‌ని ఎలా ఫేస్ చెయ్యాలా అని ముందర బాధపడ్డాను. కానీ నా మనస్సు యిప్పుడు ఎంతో తేలికగా వుంది. నిర్మలంగా వుంది. రాత్రి జరిగినదంతా ఒక పీడకలగా మార్చిపొండి.... నన్ను మీరు సహృదయంతో తప్పక అర్థం చేసుకుంటారన్న నమ్మకంతోనే ఈ ఉత్తరం వ్రాస్తున్నాను. నన్ను క్షమించి ప్రొద్దున్నే బెడ్‌కాఫీతో నాకు సుప్రభాతం చేస్తారుకదూ. ఉదయాన్నే మీ పలకరింపుకోసం ఎదురు చూస్తూ—పీటర్.

మనుష్యులలో మానవత్వం, మంచితనం చచ్చిపోనంత వరకూ ఏ దేశస్థుడైనా ఒకటే. ఏమైనా తను చెప్పింది అర్థం చేసుకున్నాడు అంతే చాలు. జై భారత్‌కీ అనుకుని గట్టిగా ఊపిరి పీల్చుకుంది సుజాత. *

